విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందని రైతులు మీద దాడులు చేస్తుందని గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన జిల్లా రైతు సంఘ కార్యదర్శి పచ్చల శివాజీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మన రాష్ట్రానికి ద్రోహం చేసిందని ప్రత్యేక హోదాలను నిరాకరించి పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు వారి మీద దౌర్జన్యం చేస్తుందని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రూ.1.50 లక్షల మంది బలవర్మరణం పాలయ్యా రని అని విమర్శించారు. ప్రతిపాడు నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు మాట్లాడుతూ 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని, రైతులు, కార్మిక సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ముప్పాళ్ళ అమర లింగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధి రవి, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జెఏసీ పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో తెనాలి మున్సిపల్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. డీఏ బకాయిలు, సరెండర్ లీవులు 2023 సెప్టెంబర్‌లోపు చెల్లిస్తామన్న ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, పీఎఫ్, ఏపీజీఎల్ఐ డబ్బులు చెల్లింపులు చేయాలని, 11వ పిఆర్‌సికి సంబంధించిన ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్‌సీకి సంబంధించిన ఐఆర్‌ను వెంటనే ప్రకటిం చాలని కోరుతూ మున్సిపల్ ఉద్యోగులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆంధ్రాప్యారీస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకురాతి రామచంద్రరావు, హెల్త్ ఆఫీసర్ కె.హెచ్. నిర్మల, మేనేజర్ కె.అప్పలరాజు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు సుపరిపాలనకు పునాదులు

విశాలాంధ్ర-గుంటూరు : వలంటీర్లు అందిస్తున్న సేవలు సుపరిపాలనకు పునాదులు వంటివని వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అమూల్యమైన సేవలు అందిస్తున్న వలంటీర్లను అభినందించ దానికి ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లను ఎంపిక చేసి వారికి సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు.అవినీతికి తావులేకపోవడం, ప్రజలకు అన్ని రకాలుగా సహకారం అందించడమే సుపరిపాలనని, ఆ దిశగా వలంటీర్లు పనిచేస్తున్నారని వెల్లడించారు. కొవిడ్, వరదలు, ప్రమాదాల సమయంలో వలంటీర్ల సేవలుఎంతో ప్రశంసనీయమన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లికి చెందిన కాజా ప్రతాప్, వడ్లపూడి సాంబశివరావులుఅద్దె బండ్లపై చిరు వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. సొంత బండ్లు లేని తమకు తోపుడు బండ్లను అందజేయవలసిందిగా నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకు న్నారు. కాజా ప్రతాప్, వడ్లపూడి సాంబ శివరావుకు జీవనోపాధి నిమి త్తం నారా లోకేష్ గురువారం టీడీపీ నాయకులచే తోపుడు బండ్లను అందజేయించారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల రూరల్ టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, మంగళగిరి నియోజక వర్గ తెలుగు రైతు కార్యదర్శి కొలంటి మహేష్, మహిళా అధ్యక్షురాలు దాశెట్టి అరుణ, మారుమాక లాజర్ ఉన్నారు.

మహిళ దారుణహత్య

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణం, గంగానమ్మపేట, భవనంవారి వీధిలో ఓ మహిళ దారుణ హత్యకు గురైందని తెనాలి 2టౌన్ పోలీ సులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రమేష్-అలేఖ్య దంప తులు తెనాలిలో నివాసముంటున్నారు. అలేఖ్యను అన్నం శ్రీనివాస్ అనే వ్యక్తి వేధించేవాడని, అతనిపై అలేఖ్య కేసులు పెట్టిందని తెలిపారు. కోర్టులో శిక్షపడుతుందనే కారణంతో శ్రీనివాస్ అలేఖ్యపై కోపాన్ని పెంచుకొని చంపుతానని బెదిరించేవాడు. ఆ క్రమంలో గురువారం ఉదయం పక్కా ప్లాన్‌తో పదునైన ఆయుధంతో అలేఖ్యపై దాడిచేసి హత్యచేసినట్లు పోలీసులు తెలిపారు.

జానీ బాషాకు నివాళులర్పించిన వల్లభనేని వెంకట్రావు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి బ్రహ్మానందపురంలో షేక్ జానీ బాషా గురువారం అనారోగ్య కారణంగా మృతిచెందారు. విషయం తెలుసు కున్న టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు జానీ బాషా భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెజ్జం రామకృష్ణ, షేక్ చాంద్ బాషా, జి.నాగేశ్వర రావు, షేక్ సైదులు, ఎండీ ఇలియాజ్, కొమరం బచ్చయ్య, బెజ్జం బాబురావు, అల్లాభక్షు, ఆదామ్, శ్రీనివాస్ మాస్టర్ పాల్గొన్నారు.

నేటి గ్రామీణ బంద్-పారిశ్రామిక సమ్మెకు మద్దతుగా నిలుద్దాం

- సీపీఐ శ్రేణులకు జంగాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : రైతు సంఘాలు, కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా ఈ నెల 16వ తేదిన ఇచ్చిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు సీపీఐ శ్రేణులు మద్దతుగా నిలవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదానికి పార్టీ శ్రేణులు తోడుగా నిలబడాలని కోరారు. ఈ మేరకు గుంటూరు మల్లయ్యలింగంభవన్ నుంచి గురువారం వీడియో సందేశాన్ని ఆయన విడుదల చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడమే కాకుండా రైతు ప్రాధాన్యతను ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోదీ సర్కార్ మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకువచ్చిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతు ఉద్యమానికి తలొగ్గిన మోదీ పార్లమెంట్ సాక్షిగా ఈ మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకుంటున్నామని చెప్పారని, కానీ ఆచరణలో మాత్రం దానిని అమలు జరపడంలో చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. దీని కారణంగా యావత్ రైతాంగం ఆయా రాష్ట్రాల నుంచి తరలివెళ్ళి ఢిల్లీ ముట్టడికి పూనుకున్నాయని చెప్పారు. రైతాంగ హక్కుల సాధన కోసం, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కదిలి ముందుకు సాగాలన్నారు. కార్మికులు పోరాడి సాధించు కున్న 44 లేబర్ కోడ్‌ల స్థానంలో 4 కోడ్‌లు తీసుకువచ్చి పారిశ్రామిక రంగాన్ని గుత్త పెట్టుబడిదారుల కబంధ హస్తాలకు అందించాలని చూస్తుందని మండిపడ్డారు. రైతుకు కార్మికవర్గం తోడై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా, మోదీ ప్రభుత్వ అనుకూల శక్తులకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

నేటి గ్రామీణ బంద్-పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : రైతాంగ హక్కుల సాధన కోసం, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం, కార్మికవర్గ శ్రేయస్సు కోసం ఈ నెల 16వ తేదిన తలపెట్టిన గ్రామీణ బంద్-పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. బంద్-సమ్మె సందర్భంగా ఉమ్మడి కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్ నుంచి లాడ్జిసెంటర్ వరకు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శ నలో నగరంలోని కార్మికులు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. గుంటూరు మల్లయ్య లింగంభవన్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తుం దన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవ సాయ, పారిశ్రామిక రంగాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోదీ సర్కార్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ సీనియర్ నాయ కులు నూతలపాటి వెంకటేశ్వర్లు(చిన్న), నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఏపీ జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో భారీ సంఖ్యలో ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో హాజరై ధర్నా నిర్వహించారు. ఉద్యోగులకు చెల్లించ వలసిన రూ.21 వేల కోట్ల బకాయిలను తక్షణం చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, 2012 పీఆర్సీకి సంబంధించి తాత్కాలిక భృతి 30 శాతం మంజూరు చేయాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పాత పద్ధతి ప్రకారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎం మూర్తి, సంయుక్త కార్యదర్శి ఏ.శ్యాంసుందర్, కూరాకుల శ్రీనివాసరావు, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివ జ్యోతి, గుంటూరు నగర అధ్యక్షులు ఎస్‌పీఎస్ సూరి, కార్యదర్శి సిహెచ్ కళ్యాణ్ కుమార్, విజయ్, మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్ ఎం.రాధారాణి, కన్వీ నర్ కె.లక్ష్మీ రమ్య, విజయ లక్ష్మి, ప్రసన్న, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పూర్ణచంద్రారెడ్డి, కమర్షియల్ టాక్స్ ఉద్యోగుల అధ్యక్షులు సయ్యద్ జానీ భాష పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : సంయుక్త కిసాన్ యువమోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరుగు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం, కొలనుకొండ గ్రామాలలో రైతు, కార్మికులతో కలిసి విస్తృత ప్రచారాన్ని గురువారం ఆయన నిర్వహించారు. రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, కాట్రగడ్డ శివన్నారాయణ, కొడవటి రమేష్, శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

విజయ కీలాద్రిపై తీర్థగోష్టి సుదర్శన హోమం

విశాలాంధ్ర-తాడేపల్లి : త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, త్రిదండి అహోబల రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో విజయకీలాద్రి దివ్య క్షేత్రంలో 7వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం చిన్న జీయర్ స్వామి వారి శ్రీహస్తాలతో భక్తులకు తీర్థగోష్టి అనంతరం సకల శుభాల కోసం, కార్య సిద్ధి కోసం సుదర్శన హోమం నిర్వహి ంచారు. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం విజయకీలాద్రి వాసుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం భక్తులందరితో అష్టఐశ్వర్య ముల కోసం సామూహిక లక్ష్మీనారాయణ పూజ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర స్వామి చంద్రప్రభ వాహనం, గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు.

రాజధాని రైతులు, రైతు కూలీలు నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి : రాజధాని ఫైల్స్ సినిమా నిలిపి వేయడంతో గురువారం ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సెంటర్ రామకృష్ణ థియేటర్ వద్ద రాజధాని రైతులు, రైతు కూలీలు, టీడీపీ నాయకులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాజధాని ఫైల్స్ సినిమాను థియేటర్ యాజమాన్యం నిలిపి వేసింది. ఈ సందర్భంగా రాజధాని రైతులు, రైతు కూలీలు, టీడీపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. వైసీపీ నాయకులు రైతులకు భయపడి ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టులో పిటిషన్ వేశారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని కేఎల్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై మొట్టమొదటి హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ పేరుతో మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రముఖ పుట్టగొడుగుల పెంపకం శిక్షకులు తోట జయచంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తనుశ్రీ మష్రూమ్స్ అనే సంస్థ ద్వారా వ్యవసాయ విభాగ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం గురించి అవగాహన కల్పించారు. కేఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ భూభాగంలో పుట్టగొడుగుల పెంపకం ఆవశ్యకత గురించి వివరించి చెప్పారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆర్థిక సాధికారత సామర్థ్యాన్ని వివరించారు. పుట్టగొడుగుల పెంపకం మధ్యం స్థాయి డిసిప్లినరీ స్వభావం, జీవశాస్త్రం, జీవావరణ శాస్త్రం, పోషకాహారంతో దాని సంబంధాల గురించి వివరించారు. వ్యవసాయ పద్ధతులు, ఆహార భద్రత రెండింటిపై సానుకూల ప్రభావం చూపుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, పాల్గొన్నారు.

గొప్ప నైతిక విలువలు కలిగిన ప్రజా నాయకులు కామ్రేడ్ ధర్మబిక్షం

విశాలాంధ్ర-మంగళగిరి : ఉత్తమ విలువలతో రాజకీయ నాయకుల్లాగా కాకుండా ప్రజా సేవకుడుగా నైతిక విలువలతో నిబద్ధతతో పనిచేసిన జాతీయ గీత పనివార్ల సంఘం మాజీ అధ్యక్షులు, సీపీఐ సీనియర్ నాయకులు మహా వ్యక్తి కామ్రేడ్ ధర్మబిక్షం అని రాష్ట్ర గీత పనివారాల సంఘం నాయకులు, సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య కొనియాడారు. గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మబిక్షం 102వ జయంతి సందర్భంగా మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన ఈ సభకు కాశయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం పనిచేశారని ధర్మబిక్షాన్ని ఆదర్శంగా తీసుకోవాల న్నారు. స్వతంత్ర పోరాటంలో పోరాడిన యోధుడని కొనియాడారు. కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి కార్మిక పక్షపాతిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ధర్మబిక్షం అని అన్నారు. ముందుగా ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ధర్మబిక్షం రెండు పర్యాయములు ఎంపీగా, మూడు పర్యాయ ములు ఎమ్మెల్యేగా గెలుపొంది జాతీయ స్థాయిలో చేతి వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేశారన్నారు. వారి హక్కులు, చట్టాల కోసం ఉద్యమాలు చేసిన ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని ఆచరించాలని అన్నారు. ప్రముఖ న్యాయవాది వాకా రాంగోపాల్ గౌడ్ మాట్లా డుతూ గీత పనివారల సంఘం ఏర్పాటు చేసి గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చివరివరకు పోరాడా రన్నారు. పలు కార్మిక సంఘాల స్థాపనలో ధర్మబిక్షం ప్రధాన పాత్ర వహించి 'కార్మిక పక్షపాతి'గా గుర్తింపు తెచ్చుకు న్నారన్నారు. ఈ సమావేశంలో కారుమంచి రామారావు, పందేటి సాంబశివరావు, జాలాది జాన్ బాబు, భూపతి, రమేష్, వాకా మంగారావు, వాకా మాధవరావు, తాత కోటయ్య, కాగితాల స్వాతి గౌడ్, తిరువీధుల కిరణ్, వెంకట రత్నం, శంకర్రావు, అర్జున్, గీత కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్య నిర్వాహణాధి కారిగా పనిచేస్తున్న అన్నపురెడ్డి రామకోటిరెడ్డికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగో న్నతి పొందిన సందర్భంగా స్థానిక భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామకోటిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, రాజారావు, దుంపల సోములు, నంద్యాల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ చాంపియన్స్‌గా 'విజ్ఞాన్స్'

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరులోని జేకేసీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకుల కోసం ప్రతిఏటా నిర్వహించే 27వ ఎడిషన్ చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజ్ఞాన్స్ యూనివర్సిటీ వరు సగా రెండవసారి గెలిచి ట్రోఫీను నిలబెట్టు కుంది. స్థానిక జేకేసీ కళాశాలలోని క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నరసరావుపేట ఇంజి నీరింగ్ కళాశాల జట్టు మీద 94 పరుగుల తేడాతో ఘన విజయం సాధిం చింది. ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో వికెట్లు నష్టపోకుండా 206 పరు గులు చేసింది. విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు బ్యాట్స్‌మెన్ ఎస్.వినోత్ 100(58 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు)తో భారీ సెంచరీ సాధించాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లలో మాదినేని లోకేష్ 47(18 బం తుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో) చివర్లో ఫోర్లు, సిక్స్‌లతో పరుగుల ప్రవాహం సృష్టించాడు. అనంతర 207 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల 15.4 ఓవర్లలో 112 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విజేతల బహుమతి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేకేసీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్ చేతుల మీదుగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ టీమ్ కెప్టెన్ నల్లపనేని శ్రీకాంత్ ట్రోఫీను అందుకున్నారు. చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన క్రికెట్ టీమ్ సభ్యులను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

అగ్రిగోల్డ్ బాధితుల శాంతియుత న్యాయ పోరాట దీక్ష

విశాలాంధ్ర-గుంటూరు : విజయవాడలో తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల శాంతియుత న్యాయ పోరాట దీక్షకు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య వెళ్ళకూడదని ముందస్తు బుధవారం రాత్రి నోటీసు ఇచ్చిన పాత గుంటూరు పోలీసులు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యక్రమంలో నిరసన తెలియచేస్తారనే సమాచారం ఉందంటూ ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్య క్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తికి అరండల్‌పేట పోలీసులు బుధవారం రాత్రి ముందస్తు నోటీసులు అందజేశారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పార్క్‌ను ప్రారంభం : మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్‌లో రూ.25 లక్షలతో ఆధునీకరించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పోస్టల్ కాలనీ పార్కును రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ విడదల రజిని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జీఎంసీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, స్థానిక కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి కిషోర్‌లతో కలిసి గురువారం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా పార్కులో నూతనంగా ఆధునీకరించిన వాటిని ఆమె కలియ తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ పరిషత్ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన పేషంట్లకు ఆర్గానిక్ పండ్లు పంపిణీ చేసిన రోజారాణి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కలుషిత నీటి వలన వాంతులు, విరోచనాలకు బాధపడుతూ అస్వస్థతకు గురై గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న పేషంట్లను యూనిసెఫ్ జాతీయ ప్రతినిధి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా జాయింట్ సెక్రటరీ బండ్లమూడి రోజారాణి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా పేషంట్లతో ఆమె మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషంట్లకు ఆర్గానిక్ పండ్లు పంపిణీ చేశారు. అస్వస్థతకు గురైన పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్థంతరంగా 'రాజధాని ఫైల్స్' నిలిపివేత

విశాలాంధ్ర-మంగళగిరి: 'రాజధాని ఫైల్స్' సినిమా ప్రదర్శనను నిలిపివేయడంపై మంగళగిరి నగరంలోని ఊర్వశి థియేటర్ ఎదురు గౌతమ్ బుద్ధ రోడ్డుపై నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం హైకోర్టు ఆదే శాల నేపథ్యంలో చిత్రాన్ని ప్రదర్శించ వద్దని నోటీసులు ఇచ్చారు. సినిమాను మధ్యలో ఆపివేయడంపై ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతోనే ఆపేశామని అధికారులు పేర్కొనగా.. ఆర్డర్ కాపీని చూపించాలని పట్టుబట్టారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, MAHE

M.A.C.T.O.P.NO.16/2023

Vikas.P.P : Petitioner

Vs.

Jetti Naga Malleswari and others : Respondents

Notice to R2. Ramesh Babu.D, S/o Hanumaiah
H.No.75th, Kakumanuvari Veedhi
Guntur District, Andra Pradesh.

Whereas the above Petitioner have filed the above claim Petition and the same stands posted to 05.03.2024. You are hereby summoned to appear before this Court on the said date at 9.30 AM through an Advocate or by yourself in person failing which the matter will be decided in your absence.

Sd/-
T.C.Valsarajan
Counsel for Petitioner
Enrl.No.K/366/2006
Mahe-673 310. Ph. 9447239760

Andra Pradesh
15/02/2024

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, MAHE

M.A.C.T.O.P.NO.15/2023

Sayand.K.V : Petitioner

Vs.

Jetti Naga Malleswari and others : Respondents

Notice to R2. Ramesh Babu.D, S/o Hanumaiah
H.No.75th, Kakumanuvari Veedhi
Guntur District, Andra Pradesh.

Whereas the above Petitioner have filed the above claim Petition and the same stands posted to 05.03.2024. You are hereby summoned to appear before this Court on the said date at 9.30 AM through an Advocate or by yourself in person failing which the matter will be decided in your absence.

Sd/-
T.C.Valsarajan
Counsel for Petitioner
Enrl.No.K/366/2006
Mahe-673 310. Ph. 9447239760

Andra Pradesh
15/02/2024

CHANGE OF NAME

I, **KOUTHA BRAMARAMBA** (Old Name), W/o. KOUTHA ANJANEYA MURTHY, R/o. Flat No.401, Sahithi Residency, D.No.26-31-98, New D.No.94-5-79, Ward No.26, AT Agraharam, 5th Line, Guntur - 522004, Andhra Pradesh, have changed my name to **KOUTHA BHRAMARAMBA**. Hereafter my name is known as **KOUTHA BHRAMARAMBA.**

ఇన్సూరెన్స్ లేని వాహనాలుపై ప్రత్యేక తనిఖీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇన్సూరెన్స్ లేని ద్విచక్ర వాహనాలుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం తెలిపారు. 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సంద ర్భంగా గురువారం ఇన్సూరెన్స్ లేని మోటార్ వాహనాలుపై తనిఖీ అధికా రులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇన్సూరెన్స్ లేని 55 మోటార్ వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనానికి భీమా తప్పనిసరి అని అన్నారు. ద్విచక్ర వాహనాలుపై ఇద్దరుకు మించి ప్రయాణించవద్దని హెచ్చరించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఈ తనిఖీల్లో మోటార్ వాహన తనిఖీ అధికారులు కాజా టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

కళ్ళం ఇంజనీరింగ్ కళాశాలకు విశిష్ట గుర్తింపు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బెంగుళూరుకు చెందిన అంతర్జాతీయ నెట్వర్కు కంపెనీ సిస్కో నెట్వర్క్స్ వారి ఆధ్వర్యంలో సిస్కోనెట్ అకాడమీ ద్వారా ప్రతి సంవత్సరం దేశంలో పలు ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు వివిధ టెక్నాలజీపై ఇంటర్న్‌షిప్‌లు అందించడం జరుగుతుంది. ఈ సంవత్సరం సైబర్ సెక్యూరిటీ నెట్వర్క్స్‌పై దేశంలో ఇంజనీరింగ్ అభ్యసిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పూర్తి చేసిన కళాశాలలకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను బహుకరించడం జరిగింది. ఈ 2023-24 విద్యాసంవత్సరంలో దేశం మొత్తము మీద 20 కళాశాలలకు ఈ ఉత్తమ ప్రతిభ పురస్కారాల విభాగంలో కళ్ళం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ కళ్ళం మోహన్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.యం.ఉమాశంకరరెడ్డి, ప్రిన్సిపాల్ డా.బి.యస్.బి. రెడ్డి, ఉపాధికల్పన విభాగాధిపతి డా.పి.యల్. మాధవరావు, ఇతర విభాగాధిపతులు వారి అభినందనలు తెలిపారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
గుంటూరు మెయిన్ బ్రాంచి (0028),12-1-12, యస్.వి.ఆర్. ఎంపైర్, శివక్కాయల ఫ్యాక్టరీ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001. ఫోన్:0863-2223997, 2220343. ఇ-మెయిల్: iob0028@iob.in

స్వాధీనతా ప్రకటన [స్థిరాస్తి కొరకు - అనుబంధం IV - రూల్8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: 1.క్లాసియో బ్యాటరీస్, యజమాని: మొగిలి ఆంజనేయులు,** ప్లాట్ నెం.5, బ్లాక్ నెం.22ఎన్, ఫేజ్-4, ఆటోనగర్ గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. **ఋణగ్రహీత/తనఖాదారు: 2.మొగిలి ఆంజనేయులు, తండ్రి: బ్రహ్మయ్య,** 7-6-846/45, 6/5 రాజీవ్‌గాంధీ నగర్, గుంటూరు-522001, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఋణగ్రహీత పూచీకత్తుపై) వారు మొత్తం బకాయిపడిన సొమ్ము **ది.31-10-2023 నాటికి రూ.61,01,997.00 (అక్షరాల అరవై ఒక్క లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల తొంభైఏడు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా** చెల్లించవలసినదిగా **ది.14-11-2023 న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**
(1) ఋణగ్రహీత బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.14-02-2024న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.
(2) సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.31-10-2023 నాటికి రూ.61,01,997.00 (అక్షరాల అరవై ఒక్క లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల తొంభైఏడు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు అంగీకరించిన రెస్ట్స్, ఛార్జీలు మరియు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన తేదీ తరువాత జరిపిన చెల్లింపులు మినహాయించగా స్వాధీనత తేది నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.58,79,269.00 (అక్షరాల యాభై ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు రెస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా **ఋణగ్రహీతకు** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.
(3) సదరు చట్టంలోని సబ్ సెక్షన్ (8) ఆఫ్ సెక్షన్ 13 యొక్క నిబంధనలు ప్రకారం గడువు సమయంలోపు పూర్తి బకాయిలు చెల్లించి ఋణగ్రహీతలు మరియు హామీదారులు సెక్యూరిటీలను తిరిగి పొందే వీలును గమనించవలసినదిగా కోరుచున్నాము.

స్థిరాస్తుల వివరములు

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్, అగతవరప్పాడు గ్రామం, పెదకాకాని మండలం, సర్వో సిస్టమ్స్ ఎదురు, ఆటోనగర్, ఏపిఐఐసి-ఐలా ఫేజ్-4, బ్లాక్ నెం.22ఎన్, ప్లాట్ నెం.5, సర్వే నెం.185 నందలి శ్రీ **మొగిలి ఆంజనేయులు** పేరుతో గల 130.74 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అందులోని మూడు అంతస్తుల ఇండస్ట్రియల్ భవనమునకు సంబంధించిన న్యాయసమ్మతంగా తనఖాపెంచబడిన ఆస్తి. **స్థలం యొక్క హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.13, **పడమర:** 20అ॥ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** ప్లాట్ నెం.6.

తేది : 14-02-2024, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, ఆర్.అగ్రహారం, మెయిన్‌రోడ్డు, రామనామక్షేత్రం గుడి ఎదురు, పాత డోరు నెం.25-8-1రు, కొత్త డోరు నెం.84-274రు కాపురస్తులు పుల్లంశెట్టి బాలకృష్ణ గారి భార్య **షేక్ మల్లిక సుల్తానా** (సెల్:9959567899) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది-

నా క్లయింటు షేక్ మల్లిక సుల్తానా గారు గుంటూరు డి, పెదకాకాని సబ్‌డి యిలాకా, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన అగతవరప్పాడు గ్రామం తాలూకు డి.నెం.127రు మింజుమలె ఏపిఐఐసి లిమిటెడ్, ఆటోనగర్, జోనల్ మేనేజర్, గుంటూరు వారి నుండి పొందిన Lr.No. APIIC/Pl.Nos.531-A & 531-B//Ph-I & II/AN-GNT/2023, Dt.31-10-2023 తేదీన ఇచ్చిన ఎండార్స్‌మెంటు దాఖలా డి.నెం.127/ఇ-ఎ2రు మింజుమలె, లోగడ ఏపిఐఐసి లిమిటెడ్ వారిచే ఏర్పాటు చేయబడిన గుంటూరు ఆటోనగర్, ఫేజ్ 1 మరియు 2ల్లు నందలి ప్లాటు నెం.531ఎ, 531బిల్లు బాపతు 461.6/9 చదరపు గజముల స్థలము అందలి ఆర్‌సిసి డాబా షాపులను పసుపులేటి ప్రమీల, పసుపులేటి సిహెచ్‌జె శ్రీనివాసరావు, పసుపులేటి శివకుమార్ మరో ఆరుగురు నుండి కొనుగోలు చేయుటకు సిద్ధపడి ఇప్పటికే ది.15-02-2024న బయానా కూడా ఇచ్చి, నా క్లయింటు పేరిటకు విక్రయ బయానా అగ్రిమెంటు కూడా వ్రాయించుకోవడమైనది.

సదరాస్తిని త్వరలో నా క్లయింటు తన పేరిటకు విక్రయ రిజిస్ట్రేషన్ చేయించుకోనున్నందున ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయునది యేమనగా పైన పేర్కొన్న ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు,ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ 15 రోజులలోపు తెలియజేయగలరు.

ఇట్లు:
సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్,
కొబ్బాల్డిపేట, గుంటూరు. సెల్ నెం. 9394155522

KALLAM TEXTILES LIMITED
CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids: corp@ksml.in & accsp@ksml.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31st DECEMBER, 2023

(Rs.in Lakhs)

PARTICULARS	Quarter Ended			Nine Months Ended		Year Ended
	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Unaudited)	(Audited)
Total income from operations (net)	7817.25	11137.45	8401.47	30544.02	30091.18	41286.99
Net Profit/(Loss) for the period (Before tax, exceptional and extraordinary items)	(1675.39)	(1206.50)	(964.55)	(3991.21)	(1751.12)	(2241.85)
Net Profit/(Loss) for the period (Before tax and after exceptional and extraordinary items)	(1675.39)	(1206.50)	(964.55)	(3991.21)	(1951.19)	(3083.40)
Net Profit/(Loss) for the period (After tax and after exceptional and extraordinary items)	(1117.53)	(798.26)	(641.11)	(2646.95)	(1346.08)	(2129.18)
Total Comprehensive income/(Loss) for the period (includes profit after tax and other comprehensive income net of tax)	(1105.19)	(785.92)	(628.77)	(2609.94)	(1309.07)	(2049.42)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)						7571.50
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(2.12)	(1.51)	(1.21)	(5.01)	(2.72)	(4.23)
b) Basic & Diluted EPS after extraordinary items	(2.12)	(1.51)	(1.21)	(5.01)	(2.72)	(4.23)

Note: The above mentioned results are an extract of the detailed format of Unaudited Financial Results for the Quarter and Nine months ended 31st Dec. 2023 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of Unaudited Financial Results for Quarter and Nine months ended 31st December, 2023 are available on the Stock Exchange website. (www.bseindia.com) and the Company's Website (www.ksml.in)

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

Place : Chowdavaram
Date : 14-02-2024

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఎస్టీయూ మండల అధ్యక్షునిగా కంపా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శావల్యాపురం : శావల్యాపురం ఎస్టీయూ మండల శాఖ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక గురువారం నిర్వహించారు. మండల అధ్యక్షునిగా కంపా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బిళ్ళా రాజా రమేష్, గౌరవ అధ్యక్షునిగా గాజుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మధుబాబు, రత్నకిషోర్, ట్రెజరర్‌గా నూకల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా మనోరమ, సుబాషిని, మహిళా కన్వీనర్‌గా నిర్మల కుమారి, సీపీఎస్ కన్వీనర్‌గా ప్రవీణ్, జిల్లా కన్వీనర్లుగా కొండ్రముట్ల వెంకటరత్నం, రత్నలత, సురేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ప్రధాన కార్యదర్శి రాజా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం, యాప్‌లను రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు రావాల్సి పీఆర్సీ, డీఏ బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

విలేకరిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

– వినుకొండ జర్నలిస్టుల డిమాండ్

విశాలాంధ్ర-వినుకొండ : అమరావతి ఈనాడు విలేఖరి పరమేశ్వరరావు పై వైసీపీ ఇసుక మాఫియా దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు తెప్పల శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు యార్లగడ్డ రామ్మోహన్‌రావులు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలంలోని ఇసుక క్వారీ వద్ద వైసీపీ మాఫియా దుండగులు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులతో కలిసి గత రెండు రోజుల క్రితం ఇసుక రిచ్ ను సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఇసుక క్వారీ అక్రమంగా నిర్వహిస్తున్నారని వెంటనే పనులు ఆపివేయాలని హెచ్చరిస్తూ చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. కానీ మరుసటి రోజు వైసీపీ ఇసుక మాఫియా దుండగులు కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తుండగా అమరావతి ఈనాడు విలేఖరి పరమేశ్వరరావు సమాచారం మేరకు అక్కడికి చేరుకొని వార్త వివరాలు సేకరించి ఫోటోలు చిత్రీకరిస్తుండగా ఇసుక మాఫియా వైసీపీ దుండగులు విలేకరిపై దాడి చేసి హత్యా ప్రయత్నానికి పాల్పడడం అత్యంత దుర్మార్గమని, దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వినుకొండ తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు యార్లగడ్డ చంద్ర శేఖర్ ఆజాద్, లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని సోమశేఖర్, గౌస్ మొహిద్దిన్, పారెళ్ళ మల్లికార్జునరావు, నారిసెట్టి మహేష్, అన్న మల్లికార్జునరావు, ముత్యాలపాటి రాంబాబు, అజయ్, మహేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తహసీల్దార్

విశాలాంధ్ర-మాచవరం: మండలంలోని తురకపాలెం, వేమవరం, చెన్నైపాలెం, రేగులగడ్డ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ బూత్‌లో విద్యుత్, భవన భద్రత లాంటి అంశాలను పరిశీలించారు. త్వరలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో కట్టదుట్టమైన ఏర్పాట్లతో పాటు వసతి సౌకర్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. సర్వేర్ శివ, రెవిన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి రక్షిత మంచినీటి కుళాయిలు ప్రారంభం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని వేల్పూరు గ్రామంలో ఈ నెల 18వ తేదీన జల్జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ రక్షిత మంచినీటి కుళాయిలను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభిస్తారని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహాయ సహకారాలతో కోటి రూపాయల నిధులు జలజీవన్ మిషన్ పథకం క్రింద మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో పైప్ లైన్ ద్వారా 700 మంచినీటి కనెక్షన్లు ఇంటింటికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే అద్దంకి బ్రాంచి కెనాల్ నుంచి వేల్పూరు గ్రామంలో గల త్రాగునీటి చెరువుకు పైపులైన్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

డబుల్ ఎంట్రీ ఓట్లు గుర్తిస్తున్నాం

విశాలాంధ్ర-పెదకూరపాడు : డబుల్ ఎంట్రీ ఓట్లు తొలగింపు విషయంలో బీఎల్వోలతో సంప్రదింపులు జరిపి తొలగింపు చర్యలు తీసుకుంటామని ఈఆర్వో నాగ లక్ష్మి అన్నారు. 250కి మించి డిలేషన్ ఉంటే సీఈఓ అనుమతితో తొలగింపు చర్యలు చేపడతామని ఈఆర్వో తెలిపారు. కొత్త ఓట్లు నమోదు చేసుకునేందుకు ప్రతిరోజు అవకాశం ఉందని అన్నారు. ఫామ్-6 1065, ఫామ్-7 460, ఫామ్-8 25 వచ్చాయని ఆమె తెలిపారు.

మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాయుడు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు గురువారం వైఎస్సార్ భీమా యోజన పథకం కింద ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం జరిగింది. మృతి చెందిన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. వారిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని అన్నారు. అనంతరం ఈ పథకం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పీఆర్కే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గురజాల: పల్నాడు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను గురజాల పట్టణంలోని అనిగ్రెస్ వృద్ధా శ్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ కేబీఎస్ ప్రగతి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి, అన్నదానం చేశారు. కార్యక్ర మంలో సీనియర్ న్యాయ వాది చల్లా రామిరెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం రెంటచింతలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణ, వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, సర్పంచ్ పేర్ల చౌడమ్మ, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కొమ్మారెడ్డి సతీష్ రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, పూజల రామయ్య, సత్రశాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, అల్లం ప్రతాప్ రెడ్డి, పేర్ల ముత్తయ్య, జీడీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, అన్ని గ్రామాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : శుక్రవారం గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని గురువారం వినుకొండలోని కేంద్ర కార్యాలయాలైన ఎల్ఐసీ ఆఫీస్, బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్, పోస్ట్ ఆఫీస్, రైల్వే స్టేషన్, వినుకొండ పట్నంలోని ప్రధాన వీధుల్లో విస్తృతంగా మైక్ ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది. సీపీఐ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్తు, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసీ తదితర సంస్థలన్నీటిని ఆదాని, అంబానీ తదితర కార్పొ రేటు కంపెనీలకు అప్పచెప్పు చూస్తుంది. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చింది. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు పరుస్తుంది. విద్యుత్తు చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టింది. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులు అన్నిటి పైన జి.ఎస్.టి పేరుతో పన్నులు పెంచింది. గత పదిహేను ఏళ్లలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఆదాని అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కవులు రైతులు, వ్యవసాయ కార్మికులు, 1,50,000 మంది బలవర్థ మర ణం పాలయ్యారు. కార్మికులకు సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ? 26000 ఇవ్వాలని అత్యున్నత న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టు చెప్పినా కూడా, కేంద్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందింది. వీటన్నిటి సమస్య పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని బూదాల శ్రీనివాసరావు రైతాంగానికి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఉలవల పూడి రాము, పల్నాడు జిల్లా సీఐటీయూ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, గందూరి ఫిరోజ్, బొంకూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, వామపక్ష నాయకులు, కొప్పెరపు మల్లికార్జున, ఆశీర్వాదం, ఎస్.కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

27న చలో విజయవాడ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27వ తేదీ జేఏసీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సిద్ధం కావాలని చిలకలూరిపేట జేఏసీ చైర్మన్ హనుమంతు నాయక్, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ 12వ పీఆర్సీ 2023 జులై 1వ తేది నుంచి అమలు కావలసి ఉందని, తక్షణం మార్కెట్ ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యా యులు, ఉద్యోగులకు చెల్లించవలసిన జీవిత బీమా భవిష్య నిధి, ఆర్థిక సెలవులు, కరువుభత్యం బకాయిలు వెరసి రూ.25 వేల కోట్లు చెల్లించే విధంగా ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జీవో నెంబర్ 57 అమలు చేసి 2003 నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన వారికి అందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2024 డీఎస్సీలో అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలకు పబ్లిక్ సెక్టర్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సర ములు వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చిలకలూరిపేట తహశీ ల్దారు జె.నరసింహంకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. చిలకలూరిపేట తాలూక ఎన్జీఓ సంఘ ప్రధాన కార్యదర్శి పి.రాఘవేంద్రరావు, నాయకులు రాజాబాబు. కె.తిరుపతయ్య, జి.వెంకటేశ్వర్లు, ఎ.సువర్ణలత, జ్యోతి, మానస, ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ నాయకులు ఐ.ఆంకమ్మతరావు, పాల్గొన్నారు.

నేడు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మాచర్ల: కార్మికులు, రైతాంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలిపేందుకు ఢిల్లీ వచ్చిన పంజాబ్, హర్యానా రైతాంగం పై బాష్పవాయువు ను ప్రయోగించి రహదారులను బ్లాక్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం సహించ రానిదన్నారు. మోడీ పాలనను కాలగర్భంలో కలిపే రోజులు దగ్గర పడ్డాయ న్నారు. భారత్ బంద్‌లో ప్రజలు, కార్మికులు, రైతాంగం, ప్రజాసంఘాలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి కార్యక్రమం ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముందుగా సేవాలాల్ చిత్రపటా నికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య, రాష్ట్ర కార్మిక, రైతాంగ పరిరక్షణ సమితి సింగు లెనిన్ బాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, నాయకులు లక్ష్మణాచారి, సుధాకర్, వైసీపీ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు బి.అంజి బాబు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికినిడి నాగరాజు మాట్లాడుతూ సుగాలిలకు అత్యంత ఆరాధ్యదైవమైన సేవాలాల్ అనంతపురం జిల్లా గుత్తి తండాలో జన్మించారని, సేవలాల్ ఎస్టీలకు విద్యని నేర్పించుటమే కాకుండా ఆనారోగ్య భారీనా పడినప్పుడు నాటు వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపిన మహనీయుడు సేవలాల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌరవ అధ్యక్షులు బి.చిన్నా నాయక్, బీసీ నాయకులు పుట్టా వెంకట బుల్లోడు, మురుగుల గోపి, చుండురి ఆనంద్ బాబు పాల్గొన్నారు.

వినుకొండ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పల్నాడు జిల్లా వినుకొండలో జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్టీ సెల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు వి. కోట నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజు గత మూడు వందల సంవత్సరాల క్రితం బంజారాల జీవితాల్లో మంచి మార్పు కోసం దేశం మొత్తం తిరిగి అన్ని తండాలలో మంచి విషయాలు చెప్పి చైతన్యం చేయడం జరిగింది. కార్యక్రమంలో మేరా జోత్ హనుమాన్ నాయక్, భూక్య హనుమా నాయక్, అశోక్ నాయక్, ఆళ్ల మన్నయ్య, పాల్గొన్నారు.

ఏపీ జీఈఏ డైరీ ఆవిష్కరించిన గుంటూరు జిల్లా ఖజానా అధికారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) డైరీ, హ్యాండ్ బుక్-2024ను గుంటూరు జిల్లా ఖజానా అధికారి బి.రాజగోపాలరావు గురువారం జిల్లా కలెక్టరేట్ కాంపౌండ్‌లో సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగులకు కావాల్సిన వెబ్‌సైట్ అడ్రస్‌లు, పెన్షన్ రూల్స్, జీత భత్యాలకు సంబంధించిన మాస్టర్ స్కేల్స్, కొత్త పీఆర్సీ 2020కు సంబంధించిన డీఏ రేట్లు, ఫండమెంటల్ రూల్స్, ఉద్యోగులకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు తదితర అంశాలు పొందుపరచినట్లు ఏపీ జీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు, మురళి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మహిళా విభాగం జిల్లా నాయకులు హేమలత, అనిత, నీలిమ, లలితకుమారి, లీలాబాయి, ఓపియస్ సాధన సమితి డిప్యూటీ కో-ఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది వినియోగంపై రాష్ట్ర ఎన్నికల సంఘం తాజా ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామ వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచడం...బీఎల్వోలుగా పని చేసిన గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పోలింగు బృందంలో చేర్చకుండా, సహాయక విధులకు పరిమితం చేయడం వంటి చర్యలను స్వాగతిస్తున్నామని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ చైర్మన్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల పూర్వ ప్రధానాధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధుల్లో వినియోగించడంపై వివరణ ఇస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి తాజాగా జారీ చేసిన ఉత్తర్వులు సకాలంలో తీసుకున్న సరైన చర్యలని, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఉత్తర్వులు తోడ్పడతాయని, దాంతో ఎన్నికల ప్రక్రియపై ఓటర్లకు, మొత్తంగా ప్రజలందరికీ విశ్వాసం కలగడానికి వీలవుతుందని వెల్లడించారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జాయింట్ సెక్రటరీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, అధికార పార్టీ ప్రచార కార్యకలాపాలలో భాగస్వాము లుగా ఉండటంతో ఎన్నికలలో వారి నిష్పాక్షికత సందేహాస్పదంగా తయారయ్యిందని, పోలింగు బాధ్యతలకు దూరంగా ఉంచాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సహా అనేక పౌర సమాజ సంస్థలు, రాజకీయ పార్టీలు నిరంతరం డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.

చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గురజాల: ఏపీజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరిగే చలో అసెంబ్లీ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని జెఏసీ గురజాల చైర్మన్ ఉన్నం హనుమంతరావు కోరారు. ఉద్యోగస్తులకు రావలసిన 21వేల కోట్లను వెంటనే చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, 12వ పీఆర్సీ కమిషన్ వేసి 6నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక ఆఫీస్ కూడా కేటాయించకుండా ఆలస్యం చేస్తూన్నారని కావున దానికి 30శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గురజాల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జెఏసి కన్వీనర్ అప్పారావు, ఎన్జీవో నాయకులు కందిమల్ల నాగరాజు, అంకమ్మరావు, యూటీఎఫ్ అధ్యక్షుడు ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులపై వైసీపీ శ్రేణులు దాడి

విశాలాంధ్ర-దుర్గి: వైసీపీ శ్రేణులు కర్రలతో టీడీపీ శ్రేణులు పై దాడి చేసి ముగ్గురుని తీవ్రంగా గాయపర్చిన సంఘటన దుర్గి-కోలగుట్ల రహదారి మధ్య గురువారం సాయంత్రం ఐదు గంటలకు జరిగింది. సంఘటన సంబంధించిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని జంగమహేశ్వరపాడులో టీడీపీ, వైసీపీ వర్గాలు దాడులు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే టీడీపీ వర్గీయులు గ్రామం విడిచి బంధువులు గ్రామాలకు వెళ్ళి తలదాచుకున్నారు. గుమ్మా వెంకటేశ్వర్లు జంగ మహేశ్వరపాడు గ్రామం విడిచి అలుగురాజు పల్లి గ్రామంలో ఉంటూ గురువారం కారంపూడి మంత్రాలమ్మ గుడి వద్ద శుభకార్యం ఏర్పాటు చేసి బంధువులను పిలిచాడు. అలుగు రాజుపల్లి, తేరాల, ఉప్పలపాడు, మాచర్ల గ్రామాల నుంచి 7,8 బైక్ లో సుమారుగా 15 మంది దాకా శుభకార్యానికి వచ్చి తిరిగి వెళ్ళుచుండగా సమాచారం అందుకున్న ప్రత్యర్థులు ఆటకాయించి బైక్ లపై వెళ్ళుచున్న వారిని మ్యాక్సీ ఆటోతో గుద్దారు. బైక్ పై నుంచి కింద పడగానే విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేసి గాయపరిచారు. దుర్గి ప్రభుత్వ వైద్యశాల నందు ప్రథమ చికిత్స పొందుతున్న గుమ్మా శ్రీను నుంచి ఘటనకు గల కారణాలను కారంపూడి సీఐ చిన్నమల్లయ్య, ఎస్సై కోటయ్య వివరాలను అడిగి నమోదు చేశారు. అనంతరం క్షతగాత్రుని 108లో మాచర్లకు తరలించారు.

పరమేశ్వరరావుపై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర-పెదకూరపాడు : అమరావతి మండల ఈనాడు విలేఖరి తేలప్రోలు పరమేశ్వరరావుపై మల్లాదిలోని ఇసుక రీచ్‌లో ఇసుకాసురులు చేసిన దాడిని పెదకూరపాడు మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. గురువారం తహశీల్థార్ జీవిగుంట ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను ప్రజలు ముందుకు తీసుకువచ్చేందుకు కవరేజ్‌కి వెళ్ళిన జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణ కోసం చట్ట సభల్లో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో పెదకూరపాడు ఏపీయూడబ్ల్యూజే సభ్యులు దాసరి విజయ్ బెన్ని బాబు, మునుగోటి శ్రీనివాసరావు, భూపతి హనుమయ్య, పరగటి రాజు, చెన్నంశెట్టి బాజీ, బొంత కోటేశ్వరరావులు ఉన్నారు.

ఆళ్ళ రవి దేవరాజ్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా, ప్రాంతీయ కార్యాలయంలో ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన ఆళ్ళ రవి దేవరాజ్ శాసన మండలి సభ్యులు, ఉమ్మడి కృష్ణా జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆళ్ళ రవి దేవరాజ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. మర్రి రాజ శేఖర్‌ను కలిసిన వారిలో గుంటూరు రూరల్ మండల మాజీ జెడ్పీటీసీ కొలకలూరి కోటేశ్వరరావు, లిడ్ క్యాప్ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నపరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కో-ఆపరేటీవ్ సొసైటిస్ ఫెడరేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర-తెనాలి : మనదేశంలో జాతీయ బ్యాంకులు, అర్బన్ బ్యాంకులతో దాదాపు సమానంగానే మన కో-ఆపరేటీవ్ సొసైటీలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నాయని, ఏపీ కో-ఆపరేటీవ్ సొసైటిస్ ఫెడరేషన్ రిజిష్టరై ప్రభుత్వ అధికార గుర్తింపు పొందాయని సొసైటి అధ్యక్షులు దావులూరి లక్ష్మీకాంతారావు గురువారం తెలిపారు. ఈ బ్యాంకులు గుర్తింపు పొందేందుకు మానం ఆంజనేయులు, రాఘువేంద్ర రావులు సహకరించినందుకు వారికి సంస్థ తరుపున అభినందనలు తెలియజేశారు. సదుద్దేశ్యంతో సహకార సంఘముల ఫెడరేషన్ స్థాపించనున్నట్లు తెలియజేశారు. ఈ నెల 18వ తేదీ ఆదివారం ఉదయం 10.30 లకు కొత్తపేటలోని ది కాకతీయ కో-ఆపరేటీవ్ సొసైటి స్వంత భవనం 2వ అంతస్తు ప్రారంభోత్సవవ కూడా జరుగుతుందని ఆ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలన్నారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని కాంతారావు తెలిపారు.

అంకిరెడ్డిపాలెంలో పనులు పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధి సహిత.. ఆహ్లాద భరిత..ఆదర్శ గ్రామంగా రూపు దిద్దుకుంటున్న అంకిరెడ్డి పాలెంలో ప్రణాళికాబద్ధంగా జరుగు తున్న ఆధునీ కరణ, సుందరీ కరణ పనులను ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ రాజశేఖరరెడ్డి, కార్పొరేషన్ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించారు. వైసీపీ నాయకులు నూనె ఉమా మహేశ్వరరెడ్డి, లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, పాల్గొన్నారు.

విలేకరులపై దాడులను అరికట్టండి

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్రంలో విలేకరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ గురజాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పుర వీధుల్లో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. రిపోర్టర్ పరమేశ్వరరావుపై జరిగిన దాడిని ఖండిస్తూ నల్లరిబ్బన్లు ధరించి గురజాల పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుండి స్థానిక అంబేద్కర్ కూడలి వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించిన కొద్దిసేపు అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి విలేకరులపై దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓకి, ఎమ్మార్వోకి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. గురజాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, సీనియర్ పాత్రికేయులు అలరాజు, జంపుల శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, నాగుల్ మీరా, ఏచూరీ మణిదీప్, రెంటాల నాగేశ్వరరావు, బుచ్చిబాబు, ఏసుబాబు, వేదమని, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కొల్లా రాజమోహనరావు హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. బయటకు వెళ్లకుండా బుధవారం నుంచి పోలీసులను కాపలా ఉంచారు. ఈ చర్యలపై డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మండపడ్డారు. తాను ఈ ప్రాంతంలో ఉన్న రైతాంగ సమస్యల మీద నల్లమడ రైతు సంఘంలో రైతుల మధ్య పనిచేస్తున్నానని, ఈ క్రమంలో అనేక సార్లు సమావేశాలు, సభలు, సదస్సులు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన దీక్షలు, రాస్తా రోకోలు చేసి రైతాంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించమని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులను, శాసనసభ్యులను మంత్రులను, ముఖ్యమంత్రులను కలిసి రైతుల సమస్యలను పరిష్కరించమని డిమాండ్ చేశామన్నారు. రైతు సమస్యలను పరిష్కరించటానికి పూనుకోకుండా రైతు కార్యకర్తలను అరెస్టు చేసి అణచివేత చర్యలను చేపట్టినందువల్ల సమస్య పరిష్కారం కాక పోగా ప్రజా వ్యతిరేకత, పోరాటాలు పెరుగుతాయని హెచ్చరించారు.

టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-రెంటచింతల: రెండు నెలలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో నేతలు కార్యకర్తలు అందరూ టీడీపీ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాచర్ల టీడీపీ ఇంచార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. గురువారం మండలంలోని జెట్టిపాలెంలో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన మాజీ సర్పంచి నీలం చెన్నమ్మ చిత్రపటానికి పూల దండ వేసి నివాళర్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సూచించారు. వీరి వెంట టీడీపీ నేతలు అబ్బిరెడ్డి, నీలం మల్లయ్య, ప్రభురాజు, గొట్టం శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, ఊదేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ రోడ్‌షో ప్రారంభం

విశాలాంధ్ర - గుంటూరు: గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ 2, 3 వీలర్ల తయారీ దారులు, ఈరోజు గుంటూరు లోని తమ డీలర్‌షిప్‌ను విస్తరిస్తూ తమ పాన్ ఇండియా రోడ్‌షోను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. నగరంలోని డీలర్‌షిప్ శ్రీ అమేయ వద్ద గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ యొక్క అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శించడానికి రోడ్‌షో సెట్ చేయబడిందని గోదావరి ఎలక్ట్రిక్ మోటర్స్ ప్రతినిధి హైదర్ ఖాన్ వెల్లడించారు. రోడ్‌షో శుక్రవారం నుండి 18 ఫిబ్రవరి వరకు గుంటూరు ఆటో నగర్‌లోని ఫ్లాట్ నెంబర్ 39, 45 వద్ద ఆమేయ డీలర్‌షిప్‌లో జరుగు తుందన్నారు. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ యొక్క రోడ్‌షో వారి శ్రేణిలోని సరికొత్త ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శిస్తు ందని, ఔత్సాహికులు సంభావ్య కస్టమర్‌లకు వారి అత్యాధునిక ఉత్పత్తులపై ప్రత్యక్ష వీక్షణను అందిస్తుందన్నారు. పాన్ ఇండియా రోడ్‌షో సరసమైన, పర్యావరణ అనుకూలమైన ఎలక్ట్రిక్ మొబిలిటీని అభివృద్ధి చేయడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఎలక్ట్రిక్ కార్ల పరిశ్రమలో తాము సాధించిన పురోగతిని ప్రత్యక్షంగా చూసేందుకు చలనశీలత యొక్క భవిష్యత్తును అనుభవించ దానికి రోడ్‌షోలో తమతో చేరాలని, ఈ రోడ్‌షో వీల్స్ బ్యాటరీలను మాత్రమే కాకుండా విస్తరించి ఉన్న స్థిరమైన పురోగతి యొక్క సంభావ్యతను విశ్వసించే కమ్యూనిటీని ప్రోత్సహిస్తుందనీ చెప్పారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: స్థానిక యనమదల నందు గల గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ నందు హెల్ప్ ఫౌండేషన్ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు అనుబంధ సంస్థ, నేత్రాలయ ఐ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామ కోటయ్య ప్రారంభించారు. కళ్ళు మన శరీరంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయ, రోజువారి అలవాటులో కంటిచూపు మందగిస్తుందని అందుకే కళ్ళను జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా మన కళ్ళుని జాగ్రత్తగా ఉంచుకోవడం మన బాధ్యత అని అన్నారు. కళాశాల డైరెక్టర్ గోగినేని సాంబశివరావు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు సైదా మాట్లాడుతూ చాలా మంది కళ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కళ్ళ సమస్య వచ్చినప్పుడు వెంటనే డాక్టర్‌ని సంప్రదించి సత్వరమే మందులు వాడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో ప్రతిభ చూపిన హిందూ ఫార్మశి కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మశి విద్యార్థి పి.లిఖిత గాయత్రి జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంపీ నాగభూషణం పేర్కొ న్నారు. ఈ నెల 12వ తేదీన జొన్నలగడ్డలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, కాటలిస్ట్ హెల్త్‌కేర్స్ అండ్ లైఫ్ సైన్సెస్ న్యూజెర్సీ యూఎస్ఏ సంయుక్తంగా నిర్వహించిన 'రీసెంట్ అడ్వాన్సెస్ అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ టు డ్రగ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్టేజెస్' అనే సదస్సులో తాను సమర్పించిన పోస్టర్ ప్రజెంటేషన్‌కు తృతీయ బహుమతి పొందినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురు వారం కళాశాల ప్రాంగణంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు లిఖిత గాయత్రిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

విశాలాంధ్ర-మంగళగిరి: కాపు సామాజిక వర్గానికి రాజ్యాధికారమే లక్ష్యమని కాపు జేఏసీ రాష్ట్ర నాయకులు జొన్నా రాజేష్ అన్నారు. గురువారం మంగళగిరి నగరంలోని ఐబీఎన్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీన శుక్రవారం కాపు జాగృతి ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపం నందు జరిగే కాపు ప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు మంగళగిరి నియోజకవర్గం నుంచి భారీగా కాపు సామాజిక వర్గం వారంతా తరలిరావాలని తెలిపారు. కాపు, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు కులాలను ఏకతాటిపైకి నడిపించి రాజ్యాధికారం సాధించడమే లక్ష్యం అని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇంత వరకు కాపులకు రాజ్యాధికారం రాలేదని తెలిపారు. సమావేశానికి కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలన్నారు. కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు తిరుమల శెట్టి కొండలరావు, కాపు సంఘ సీనియర్ నాయకులు సందు రామకృష్ణ, కాపు జాగృతి ఉండవల్లి అధ్యక్షుడు ప్రదీప్, దుర్గా మల్లేశ్వరరావు, యసస్విని, వాసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.